# ఓం శ్రీ సాయిరామ్

## పాడ్‌కాస్ట్ 234
## ప్రశాంతి సందేశ్ కి స్వాగతం.

## అహంకారం యొక్క తదుపరి కోణం

*(ఈ అంశము మీద విషయాలను ప్రొఫెసర్ అనిల్ కుమార్ గారు రచించిన సాయి కాలేజీ అనే పుస్తకం నుండి పేజీలు 201 నుండి 205 వరకు గ్రహించబడినది)*

అహం తన యొక్క తదుపరి కోణం ఎలా వ్యక్తీకరించుకుంటుంది? ఆ కోణమే అహంకారం యొక్క స్వీయ ప్రాముఖ్యత. స్వామి ఎవరికైనా ఒక ఉంగరం బహూకరిస్తే , ఆ వ్యక్తి ఆ విషయం అందరికీ తెలియాలని కోరుకుంటాడు. అది అహం యొక్క వ్యక్తీకరణ. స్వామి ఇచ్చిన బహుమతిని అందరికీ ప్రదర్శించడం అనే ప్రవర్తన బహుమతికి, బహుమతి ఇచ్చిన వారికి చెడ్డ పేరు తెస్తుంది. అటువంటి ప్రదర్శనలను మనం నివారించాలి. అవి ప్రదర్శించేందుకు కావు. స్వామి యొక్క ఈ బహుమతి మన అంతర్గత ఎదుగుదలకు, మరియు అంతరాత్మ కోసం మాత్రమే. అది మన అంతర్గత పరివర్తన కోసమే. అది మన అధ్యాత్మిక మార్గంలో నడవడానికి ఒక ప్రోత్సాహ స్ఫూర్తి.

స్వీయ ప్రాముఖ్యత అహం యొక్క ఒక గుణం. ఒక వ్యక్తికి తన మొదటి పర్యాటనలో స్వామి యొక్క ఇంటర్వ్యూ లభిస్తే, మనం ఆ వ్యక్తి కన్నా తక్కువమని భావిస్తాము. ఆ వ్యక్తి తన అనుభవాలను చెప్తూ ఉంటే, అవి వినడం మానేసి, ఆ వ్యక్తిని ఆపి, స్వామితో మన తొలి అనుభవాలను ఆ వ్యక్తికి చెప్పడం ఆరంభిస్తాము. ఇటువంటివి ఆత్మ గౌరవం, ఆత్మ ప్రాముఖ్యత, అంతర్గమతమైన అహం యొక్క అసహ్యకరమైన వ్యక్తీకరణలు.

భగవాన్ బాబా గారిలో నా సొంతం అనే ఒక జాడ కూడ ఉండదు. స్వామికి ఎవరైనా ఏమైనా ఇస్తే, స్వామి తిరిగి ఇచ్చేస్తారు. ఒక సారి స్వామి ఆయనకు ఎవరో ఇచ్చిన ఒక ఖరీదైన కారుని చాలా పెద్ద పొజిషన్ లో ఉన్న ఒక వ్యక్తికి ఇచ్చారు. ఆ కారు ఆ వ్యక్తి పేరున రిజిస్టర్ అయి ఉందనీ, మరియు అది ఆ వ్యక్తికే చెందాలని స్వామి చెప్పారు. ఆ వ్యక్తికి తన వృత్తిలో ఆ కారు అవసరం ఉంటుందని స్వామి ఇవ్వలేదు.

మరొకప్పుడు ఒక వ్యక్తి అనంతపూర్ నుండి వచ్చారు. స్వామి ఆ వ్యక్తిని పిలిచి నువ్వు చాలా పనిచేస్తున్నావు. ఈ కారు తీసుకో అని ఓ కారు ఇచ్చారు.

నా సొంతం అనుకునే నాడు కలలో కూడా ఇటువంటివి పనిచేయడు. అటువంటి వ్యక్తుల నుంచి ఇటువంటివి పొందడం అసంభవం. మనం ఎవ్వరికైనా ఏమైనా ఇవ్వాలంటే లెక్క పెడతాము. మనం ఏమైనా దాని వల్ల వచ్చే లాభ నష్టాలను గురించి, మరియు మనకు వచ్చే లబ్ధి గురించి ఆలోచిస్తాము .

ఒక సారి ఒక ముఖ్య వ్యక్తి ప్రశాంతి నిలయమునకు వచ్చి స్వామితో ఆ రోజు తన క్రొత్త ఇంటి గృహ ప్రవేశం గురించి విన్నవించాడు. స్వామి వెంటనే బంగారము. ఏనుగు దంతముతో చెక్కబడిన ఒక విలువైన గోడ గడియారమును బహుకరించారు. భగవాన్ ఆ వ్యక్తితో ఆ గడియారమును తన ఇంటిలో పెట్టుకోమని చెప్పారు.

దీని నుంచి మనం ఎవ్వరి నుంచి ఏమీ ఆశించకుండా, ఎలా ఇవ్వాలో నేర్చుకోవాలి. స్వామి ఇస్తారే కానీ తీసుకోరు. ఎవ్వరికైనా ఇవ్వడం స్వామికి చాలా ఆనందం. ఇదియే స్వాధీనత లేకపోవడమంటే.

ఒక వ్యక్తి స్వామితో ఇలా అంటున్నాడు "స్వామీ, ఈ పుస్తకమును మీ యొక్క ఆశీస్సుల మరియు దయ వలన వ్రాయగలిగాను. మీ ప్రోత్సాహకరమైన మాటలకు నా కృతజ్ఞతలు.
బాబా వారు ఇలా అంటారు" నేను మీరు మంచిగా వ్రాయడానికి, సేవ, మరియు మంచి పనులు చేయడానికి, మిమ్ము ప్రోత్సాహించడానికే ఇక్కడ ఉన్నాను" చేసేది స్వామియే, కానీ మనకు ప్రాముఖ్యత ఇస్తారు.

ఆత్మ గౌరవం, ఆత్మ ప్రాముఖ్యత భావమే అహంకారం. స్వీయ అహంకారాన్ని తిరస్కరించడం. అవతల వారికి ప్రాముఖ్యత ఇవ్వడమే అహంకారం లేకపోవడం . అవతల వారి ప్రాముఖ్యత అంతా మనం తీసుకోవడమే, హిమాలయ పర్వతాల ఎత్తైన అహంకారం .

భగవాన్ జీవితం వైపు చూస్తే, మనకు , వారికి  ఎంత తేడా ఉందో, తెలుస్తుంది. ఎప్పుడైనా ఎవ్వరైనా తమ బాధలను స్వామికి వినిపిస్తారో, స్వామి ఎంతో సహనంగా ఆ భక్తుల బాధలను వింటారు.

ఒక సారి ఒక బాలుడు ఒక సమస్య నిమిత్తమై బాబా వారి దగ్గరకు వచ్చి ఒక లెటర్ సమర్పించుకున్నాడు. స్వామి ఆ బాలుడు చెప్పినదంతా ఎంతో సానుభూతితో విన్నారు. ఆ బాలుడు వెళ్లిపోతూ ఉంటే స్వామి మళ్ళీ వెనక్కి పిలిచారు. ఆ బాలుడు స్వామితో మరికొన్ని విషయములను చెప్పడం మరిచాడు. స్వామి అతనికి విభూతి సృష్టించి ఇచ్చారు. స్వామి ఎదుట మనం సర్వం స్వామికి విన్నవించు కోవడానికి స్వామి మనకు అవకాశం ఇచ్చే పద్ధతి చూసి మనం ఉక్కిరిబిక్కిరి అవుతాము.

దీనికి విరుద్ధంగా, మనం అవతలి వారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వం. విచారకరమైనది ఏమిటి అంటే, అన్నీ మనకు తెలియదు అని ఒప్పుకోవడానికి మనం సంసిద్ధులము కాము. మనలోని అహంకారం ఒప్పుకోనీయదు.

ఒక సారి ఒక ఇంజనీర్ ఒక construction పని గురించి ఆ ఇంజనీర్ చెప్పినదంతా ముందే తనకు తెలుసునని చెప్పారు. అటువంటప్పుడు ఆ ఇంజనీర్ ని అంతా సేపు ఎందుకు చెప్పనిచ్చారని స్వామిని అనిల్ కుమార్ గారు అడిగారు.

బాబా వారు ఇచ్చిన సమాధానం వారి యొక్క లోతైన దయ తెలియచేసింది. స్వామి ఏమిచెప్పారంటే, ఆ ఇంజనీర్ తన భక్తుడని,అతను ఆ పని కోసం ఎంతో కష్టపడ్డాడు అని,

ఎంతో కాలము వినియోగించాడని, అందుచేత ఆ ఇంజనీర్ చెప్పినదంతా విన్నానని చెప్పారు. ఇదియే నిరహంకారం యొక్క సారం. సహనం, సానుభూతి, వినికిడి, స్వాధీనత లేకపోవడం, ఇతరులకు క్రెడిట్ ఇవ్వడం వంటి గుణాలు నిరహంకారానికి ప్రతీక.

ఆధ్యాత్మిక రంగంలో కూడ మనం అహంకారంతో వుందామనుకోవడం ఈ ఆధునికకాలపు అపహాస్యం. జీవితంలో ఎన్నో కష్టాలు, బాధలు ఎదుర్కొన్నప్పటికీ, మనం ఈ ప్రపంచంలో ఎంతో అహంకారాన్ని ప్రదర్శిస్తాము. లౌకిక అహంకారం కన్నా ఆధ్యాత్మిక అహంకారం ఎక్కువ ప్రమాదకరమైనది. భగవద్గీత అహంకారాన్ని స్పష్టంగా ఖండిస్తుంది.

అధ్యాత్మిక అహంకారం పూర్తి అధోగతికి దారి తీస్తుంది. ఇది ప్రాణాంతకరమైనది. నయం కానిది. అందుచేత ఎవ్వరైనా చాలా, చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రాపంచిక అహంకారముతో, మనం ఇతరుల నుంచి తప్పించుకోవచ్చు. లేదా వేరే పద్ధతులను అవలంబించవచ్చు. మన కంటే గొప్పవాడు లేదా ఉన్నతమైన వాడితో ఉంటే ప్రాపంచిక అహంకారాన్ని తగ్గించుకోవచ్చు. కానీ అధ్యాత్మిక అహంకారంతో నిండిపోతే, మనం ఎవరూ కాదు అని ఎవరూ అనరు.

Next Episode లో Prof. Anil Kumar గారు అధ్యాత్మిక అహం తనను తాను ఎలా వ్యక్త పరుస్తుందో, చర్చిస్తారు. అంతవరకు శెలవు.

**JAI SRI SAI RAM**